II

Total No. of Questions – 16

Total No. of Printed Pages - 4

Regd. No.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | |

## Part - II
## TELUGU, Paper – I
### (Second Language)

Time : 3 Hours] [Max. Marks : 100

గమనిక :. ప్రశ్నపత్రము ప్రకారము సమాధానములను వరుస క్రమంలో రాయండి.

I. ఈ క్రింది పద్యములలో ఒక దానికి పాదభంగము లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం వ్రాయండి. 1 × 6 = 6

(1) జను వెల్లంగడు --------దద్వారంబు వీక్షించుచున్.

(2) ఒకచో నేలను --------సుఖంబున్ మదిన్.

II. ఈ క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం రాయండి. 1 × 6 = 6

(1) ప్రహ్లాదుని విద్యాభ్యాస వృత్తాంతాన్ని వివరించండి.

(2) జీవితంపై ఆశావహ దృక్పథాన్ని పెంచుకోవాల్సిందిగా కవి ఏ విధంగా సూచించాడో వివరించండి.

III. ఈ క్రింది ప్రశ్నలలో ఒక దానికి 20 పంక్తులలో సమాధానం రాయండి. 1 × 6 = 6

(1) పావురాలు వలలో తగులుకొన్న విధం తెల్పండి.

(2) తెలుగు జననిరుక్తుల స్వరూప స్వభావాలు వివరించండి.

IV. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి 15 పంక్తులలో సమాధానం రాయండి. 2 × 4 = 8

(1) జెడ్డాలో నాగమణి పడిన కష్టాలు వివరించండి.

(2) ఆవును అమ్మడానికి నాగమ్మ చెందిన ఆవేదనను వివరించండి.

(3) విజయదశమి కథలో ఆనందం పాత్రను చిత్రీకరించండి.

(4) 'పల్లెబడి' కథలో విద్యార్థుల కొంటె మనస్తత్వాన్ని రచయిత ఎలా చిత్రించాడు ?

V. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. $2 \times 3 = 6$

(1) కొయ్య బొమ్మలె మెచ్చుకళ్ళకు కోమలుల సొరెక్కునా.

(2) అడుగు మోపి విందుగుడిచి పొమ్మా.

(3) చూపఱు ప్రభూతాశ్చర్యులై రచ్చటన్.

(4) కుతూహలంగా చొచ్చుకొస్తే ఆకాశమంత ఎత్తునే చూస్తావు.

VI. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానములు వ్రాయండి. (పద్య భాగం) $2 \times 3 = 6$

(1) సంక్రాంతికి వచ్చే సంపదలు ఏమిటి ?

(2) తోక చుక్కను గురజాడ భావించిన విధం తెల్పండి.

(3) వివేక భ్రష్టుల గతి ఏ విధంగా ఉంటుంది ?

(4) కర్ణుని అవమానాన్ని దుర్యోధనుడు ఎట్లు తొలగించాడు ?

VII. ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. (గద్య భాగం) $2 \times 3 = 6$

(1) ఆంధ్ర మహిళాసభను గురించి వివరించండి.

(2) తాతగారు శిష్య సంచారానికి వెళ్ళే ఎడ్ల బండ్లను వాటి అమరికను వర్ణించండి.

(3) 'బసవపురాణం' కావ్యం గూర్చి సంక్షిప్తంగా తెలపండి.

(4) దొణప్ప చేసిన భాషా సేవను పేర్కొనండి.

VIII. ఈ క్రింది వానిలో రెండింటికి సమాధానాలు వ్రాయండి.

(పాఠ్యాంశ కవులు/రచయితలు) $2 \times 3 = 6$

(1) జాషువా రచనలు తెల్పండి.

(2) పోతన కవితారీతులను సమీక్షించండి.

(3) కనుపర్తి వరలక్ష్మమ్మ రచనలను పేర్కొనండి.

(4) గడియారం వారి సాహిత్య సేవను తెలపండి.

IX. ఈ క్రింది లేఖలలో ఒక దానికి జవాబు రాయండి. $1 \times 5 = 5$

(1) మీ కళాశాలలో జరుపుకున్న గణతంత్ర వేడుకల గురించి మిత్రునికి లేఖ రాయండి.

(2) మీ కళాశాలలో అదనపు తరగతి గదులు నిర్మించమని కోరుతూ జిల్లా కలెక్టరు గారికి లేఖ రాయండి.

X. ఈ క్రింది పదములలో నాల్గింటిని విడదీసి సంధి పేరు, సూత్రం వ్రాయండి. $4 \times 3 = 12$

(1) కంజాక్షుడు

(2) నిజోజ్జ్వల

(3) దైత్యోత్తమ

(4) తిమిరౌఘ

(5) మాటలాడక

(6) మధుపంబువోవునే

(7) మెచ్చకుంటె

(8) బెదిరియెంచిరి

XI. ఈ క్రింది పదములలో నాల్గింటికి విగ్రహ వాక్యాలు వ్రాసి, సమాసాల పేర్లు తెలుపండి. $4 \times 2 = 8$

(1) విష్ణు చరిత్ర (2) మంచి చెడ్డలు

(3) కోటి విద్యలు (4) తెలిమబ్బు

(5) అచ్యుతుడు (6) పొట్టకూడు

(7) మనోబ్జము (8) పద్మాక్షుడు

XII. ఈ క్రింది వానిలో ఒక దానిని గూర్చి సాధారణ వ్యాసం రాయండి. $1 \times 5 = 5$

(1) లలిత కళలు

(2) మాతృ భాష - తెలుగు

(3) నైతిక విలువలు

XIII. ఈ క్రింది ఆంగ్ల వాక్యములను తెలుగు లోనికి అనువదించండి. $5 \times 1 = 5$

(1) Our college library is on the second floor.
(2) Aditya is a famous doctor in our State.
(3) I met my grandmother yesterday.
(4) The volunteers decorated the flowers beautifully.
(5) These Mangoes are very sweet.

XIV. ఈ క్రింది వ్యాసాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. $5 \times 1 = 5$

విజయనగర సామ్రాజ్యంలోని ప్రజలలో అధిక సంఖ్యాలకు వ్యవసాయమే ముఖ్యవృత్తి. రాజులు, వారి ఉద్యోగులు తటాకాలు, కాల్వలు తవ్వించి నీటి సౌకర్యాలు కల్పించారు. బుక్కరాయలు కాలంలో పెనుగొండ దగ్గర శిరువేరు తటాకం, సాళువ నరసింహుని కాలంలో అనంతపురం వద్ద నరసాంబుధి అనే తటాకం ఏర్పడింది. శ్రీకృష్ణ దేవరాయలు పోర్చుగీసు ఇంజనీర్ల సాయంతో నాగలాపుర తటాకం నిర్మించి కొన్ని సంవత్సరాలపాటు పన్నులు వసూలు చేయకుండా వ్యవసాయాభివృద్ధిని ప్రోత్సహించాడు. జామ, మామిడి, నిమ్మ, అరటి, కొబ్బరి, తమలపాకు తోటలు విస్తారంగా ఉండి చవకగా లభించేవి.

ప్రశ్నలు :

(1) తటాకాలు, కాల్వలు ఎవరు నిర్మించేవారు ?

(2) పెనుగొండ సమీపంలోని తటాకం పేరేమిటి ?

(3) సాళువ నరసింహ రాయల కాలంలో తవ్వించిక తటాకమేది ?

(4) నాగలాపురం తటాకం ఎవరి సాయంతో తవ్వించారు ?

(5) ఏయే వస్తువులు చవకగా లభించేవి ?

XV. ఈ క్రింది వానిలో ఐదింటికి ఏక పద/ఏక వాక్య సమాధానాలు వ్రాయండి. 5 × 1 = 5

(1) కర్ణుడు ఏ రాజ్యానికి అధిపతి ?

(2) 'ప్రహ్లాదుని విద్యాభ్యాసం' ఏ గ్రంథము నుండి గ్రహించారు ?

(3) అమృతము పొందినదెవరు ?

(4) ముత్యాల సరాలు లోని ఛందస్సు ఏమిటి ?

(5) జాషువ రచించిన స్వీయ చరిత్ర పేరు ఏమిటి ?

(6) తేపు పూసే చిగురుకి ఊపిరి ఏమిటి ?

(7) నన్నయ ఎవరి ఆస్థాన కవి ?

(8) ఎవరు నిజమైన తండ్రి ?

XVI. ఈ క్రింది వానిలో ఐదింటికి ఏక పద/ఏక వాక్య సమాధానాలు వ్రాయండి. 5 × 1 = 5

(1) చిత్రగ్రీవుని చెలికాని పేరేమిటి ?

(2) దుర్గాబాయి తల్లిదండ్రులెవరు ?

(3) 'హంపీ నుండి హరప్పాదాక' ఏ కోవకు చెందిన గ్రంథం ?

(4) సోమన జన్మస్థలం ఏది ?

(5) చాకిరి అనే పదం ఏ పదం నుంచి వచ్చింది ?

(6) 'దేశ భాషలందు తెలుగు లెస్స' అన్నది ఎవరు ?

(7) పక్షులు నివసించిన గోదావరీ తీర వృక్షమేది ?

(8) సోమన మొదటి కృతి ఏది.?